## అసౌకర్యాలతో వణుకు



**సూర్యాపేట-నవభూమి:** చాలా హాస్టళ్లు అరకొర సౌకర్యాల మధ్య అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దశాబ్దాలుగా అందులోనే కొనసాగుతున్నా సౌకర్యాలు మాత్రం కల్పించడం లేదు. పెనపహాడ్ మండలంలోని బీసీ బాలుర హాస్టల్ 30 ఏళ్లుగా అద్దె భవనంలోనే కొనసాగుతోంది. విరిగిన కిటికీలు, కనీసం తలుపులేకపోవడంతో దోమలు కుట్టి విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. స్నానపు గదుల్లేక ఆరుబయట చలికి వణుకుతూ స్నానం చేస్తున్నారు. ఇక్కడ 68 మంది విద్యార్థులుండగా, ఇనచార్జి వార్డెన కొనసాగుతుండటంతో వాచమన అన్నీ వ్యవహారాలు చూస్తున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల హాస్టల్‌లో గదులకు కిటికీలు లేవు, వర్షాలు వస్తే తరగతి గదులు నీటితో నిండిపోతున్నాయి. మునగాలలోని హాస్టళ్లలో కిటికీలు సక్రమంగా లేకపోవటంతో దోమల బెడద, చలితో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బాలిక వసతి గృహం పక్కన భగీరథ వాటర్ ట్యాంక్ ఉండటంతో ట్యాంక్ నిండి, ఆ నీరు అంతా హాస్టల్ ఆవరణలోకి వస్తోంది.స్నానాలు గదుల్లేక ..ఆత్మకూర్(ఎస్) మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల హాస్టల్‌లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూ లంగా అధ్వానంగా మరుగుదొడ్లు, స్నానాల గదులు ఉన్నాయి. 380 మంది విద్యార్థులకు కేవలం 30 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. చివ్వెంల మండలంలో చందుపట్ల ఎస్సీ హాస్టల్‌లో స్నానపు గదులు అధ్వానంగా ఉన్నాయి. పరిసరాలు చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో ఉన్నాయి. 300 మంది విద్యార్థులుంటే మరుగుదొడ్లు, స్నానాలు గదులు 30 వరకు మాత్రమే ఉన్నాయి. దీంతో అందరు ఉదయం 5 గంటలకు లేచి కాలకృత్యాలు, స్నానాలు, చేసేసరికి పాఠశాల ప్రారంభ సమయం 9 దాకా అవుతోంది. దీంతో స్టడీ అవర్ కష్టమవుతోంది. తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్ విద్యార్థులు బోరు వాటర్ కింద స్నానం చేస్తున్నారు. బీసీ హాస్టల్‌లో కట్టెలతో పొయ్యి మీద నీళ్లు కాచుకుని స్నానం చేస్తున్నారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన పాలకవీడు కస్తూర్బా పాఠశాల్లో వేడి నీటి సౌకర్యాన్ని కల్పించలేదు. మునగాలలోని ఎస్సీ బాలుర, బాలికల, బీసీ హాస్టళ్లలో మరుగుదొడ్ల సక్రమంగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో 100 మంది విద్యార్థులకు ఐదు బాతరూంలు ఉన్నాయి.

## దైవ చింతన అలవర్చుకోవాలి

**యాదగిరిగుట్ట -నవభూమి:** ప్రతీ ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. సోమవారం స్థానిక లోట్‌సటెంపుల్ ఆలయ 11వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీవాసవీమాతకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత పెడదారి పట్టకుండా ఆధ్యాత్మిక పెంపొందించేందుకు ఆలయాలు ఎంతో తోడ్పాటు అందిస్తాయన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవ చైర్మన్ పొద్దుటూరి నరసింహారావు, ఆలయ ఇన్‌చార్జి బెజుగం వెంకటనర్సయ్య, బచ్చు చండీశ్వర్, ఉప్పల రమేష్, బెజగం శివకుమార్, ఇమ్మిడి శ్రీనివాస్, నాయకులు దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, గడ్డమీది మాధవులు, గురుస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సాదువెల్లిలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ఎడ్ల సుగుణ, మాజీ సర్పంచ్ పుల్గం భిక్షపతి, పాల్గొన్నారు.అయ్యప్ప నిత్యాన్నదానం ప్రారంభం ఆలేరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలో నూతనంగా నిర్మించిన హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ సన్నిధానంలో నిత్యాన్నదానాన్ని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సోమవారం ప్రారంభించారు. ముందుగా జరిగిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాలధారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంఏ.ఎజాద్, వెంకటస్వామి, నీలం పద్మ, బాలరాజు, యాదగిరి, ముదికొండ శ్రీకాంత్, శీశైలం, పాశికంటి శ్రీనివాస్, పరుశరాములు, మల్లెల శ్రీకాంత్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.యాదవులు చదువుతోపాటు రాజకీయంగా ఎదగాలి యాదవులు చదువుతోపాటు రాజకీయంగా ఎదగాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం రాత్రి నిర్వహించిన యాదవుల సదర్ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.

# పురపాలికల్లో ఎల్‌ఆర్‌ఎస్‌కు గ్రీనసిగ్నల్

**సూర్యాపేట-నవభూమి:** ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్(ఎల్‌ఆర్‌ఎస)కు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పెం డింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశాలు జారీచేసింది. దీంతో ప్లాట్ల యజమానులు డబ్బులు చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకుంటున్నారు. దీంతో ఎల్‌ఆర్‌ఎస్ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతోంది. గతంలో మూడుసార్లు దరఖాస్తులు చేసుకున్నా పూర్తిస్థాయిలో క్రమబద్ధీకరణ జరుగలేదు. వాటన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వం సంకల్పించింది. 2017 నుంచి దరఖాస్తుల స్వీకరణ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అక్రమ లేఅవుట్లలో ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఎల్‌ఆర్‌ఎసను ప్రవేశపెట్టింది. లేఅవుట్ల అనుమతులు పొందేందుకు పెద్దఎత్తున ఖర్చు వస్తుందని కొన్నిచోట్ల అక్రమంగా లేఅవుట్లు చేసి ప్లాట్లను విక్ర యించారు. అలాంటి వాటిలో కొనుగోలు చేసిన వారు ఇళ్ల నిర్మాణ సమయంలో అనుమతులకే లక్షలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. అలాంటి ప్లాట్ల క్రమబద్ధీకరణకు 2017లో ఎల్‌ఆర్‌ఎసను ప్రవేశపెట్టి దరఖాస్తులను తీసుకుని, అర్హత మేరకు క్రమబద్ధీకరించారు. తిరిగి మళ్లీ 2019లో మరోసారి ఎల్‌ఆర్‌ఎస్ అవకాశం కల్పించారు. కాకపోతే 2019లో మాత్రం నూతనంగా ఏర్పడిన మునిసిపాలిటీలు, పాత మునిసిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లోని ప్లాట్లకు మాత్రమే అవకాశం ఇచ్చారు. అయితే 2020 జనవరి 28వ తేదీలోపు స్థలాలను క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తులకు రూ.1000 డీడీ చెల్లించి ఆనలైన చేసినా, పరిష్కరించలేదు.మునిసిపాలిటీల్లో విలీన గ్రామాల్లో జిల్లాలో తిరుమలగిరి, నేరేడుచర్ల నూతన మునిసిపాలిటీలతో పాటు సూర్యాపేట, కోదాడ మునిసిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో ఏర్పాటుచేసిన అక్రమ లేఅవుట్లలోని స్థలాలను క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారు. అందుకోసం సూర్యాపేట పరిధిలో విలీనమైన దురాజ్‌పల్లి, బీబీగూడెం, కుడకుడ, గాంధీనగర్, పిల్లలమర్రి, రాయినిగూడెం, కుప్పిరెడ్డిగూడెం, దాసాయిగూడెం, కుసుమవారిగూడెం గ్రామాలు, కోదాడ మునిసిపాలిటీలో విలీనమైన తమ్మర, కొమరబండ గ్రామాల పరిధిలో వెలిసిన అక్రమ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసిన వాటికి ఎల్‌ఆర్‌ఎస్ అవకాశం ఉంది. ఈ అవకాశంతో వేలల్లో ప్లాట్ల యజమానులు దరఖాస్తులు చేసుకున్నారు.కొనసాగుతున్న ప్రక్రియ జిల్లాలోని మొత్తం ఐదు మునిసిపాలిటీల్లో 65,905 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఇప్పటివరకు 20,845 దరఖాస్తుదారులకు ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియలో భాగంగా డబ్బులు చెల్లించాలని సమాచారం ఇచ్చారు. కాగా అందులో సూర్యాపేటలో 14,800 దరఖాస్తులకు 500 మంది, కోదాడలో 4,700 దరఖాస్తుదారులకు 400 మంది, తిరుమలగిరిలో 1,270 దరఖాస్తుదారులకు 135 మంది, నేరేడుచర్లలో 523 దరఖాస్తుదారులకు 50 మంది డబ్బులు చెల్లించి వారి యొక్క ప్లాట్లను క్రమబద్ధీకరించుకున్నారు. హుజూర్‌నగర్‌లో మాత్రం అధికారులు 75 మందికి సమాచారం ఇవ్వగా ఇప్పటివరకు ఎవరూ డబ్బులు చెల్లించలేదు.ముందస్తుగా ఆనలైనలో దరఖాస్తులు ఎల్‌ఆర్‌ఎస్ పథకానికి ప్లాట్ల యజమానులు రూ.1000 చెల్లించి ముందస్తుగా ఆనలైనలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అందుకోసం స్థల యజమానులు ముందుగా రూ.1000 మునిసిపాలిటీ పేరుతో ఆన్‌లైన్ రూపంలో చెల్లించారు. దీంతో పాటు భూమి యజమాన్య పత్రాలు, లింకు డాక్యుమెంట్లు, ఈసీ కాపీలు, స్థలం యొక్క ఫొటోలను జతచేశారు. వారికి ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించింది. అంతేకాకుండా 2015, 2017లో ఎల్‌ఆర్‌ఎస్ కోసం ఆదేశాలు జారీ చేశారు. అప్పుడు ప్లాట్ల యజమానులు రూ.10 వేలు డీడీ చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆ సమయంలో సూర్యాపేటలో 2వేలకు పైగా, కోదాడలో 500 వరకు దరఖాస్తులు చేశారు. వాటిలో కొన్నింటిని పరిష్కరించగా మిగిలిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ దరఖాస్తులకు ప్రస్తుతం అవకాశం ఇవ్వలేదు. దీంతో సంబంధిత ప్లాట్ల యజమానులు చెల్లించిన రూ.10వేలు ప్రభుత్వం వద్దనే ఉండిపోయాయి.కోట్లలో ఆదాయం ప్రభుత్వం ప్రకటించిన ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా జిల్లాలోని మునిసిపాలిటీల నుంచి ప్రభుత్వానికి కోట్లలో ఆదాయం సమకూరుతుంది. ఉదాహరణకు ఒక చదరపు గజం స్థలాన్ని క్రమబద్ధీకరణకు ఒక చదరపు గజానికి ఆ ప్రాంతంలో రిజిస్ట్రేషన విలువ ఎంత ఉందో అందులో 14శాతం చెల్లించాల్సి ఉంది. ఈ విధంగా ఒక్కో దరఖాస్తుకు కనీసం రూ.25వేల నుంచి రూ.లక్షల్లో చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా రూ.6.47కోట్ల ఆదాయం సమకూరింది. అందులో సూర్యాపేటలో రూ.3.50కోట్లు, కోదాడలో రూ.2.10 కోట్లు, తిరుమలగిరిలో రూ.5 లక్షలు, నేరేడుచర్లలో రూ.82వేల ఆదాయం వచ్చింది. ఇంకా మిగిలిన దరఖాస్తుల ప్రక్రియ పూర్తి అయితే రూ.కోట్లలో ఆదాయం రానుంది.ఎల్‌ఆర్‌ఎసను సద్వినియోగం చేసుకోవాలి అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు ఎల్‌ఆర్‌ఎసను సద్వినియోగం చేసుకోవాలి. లేకుంటే ఆయాచోట్ల ఇంటి నిర్మాణానికి మునిసిపాలిటీ నుంచి అనుమతులు పొందలేరు. ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా తక్కువ మొత్తంలో ప్లాట్ల క్రమబద్ధీకరణ జరుగుతోంది. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న యజమానులకు సమాచారం ఇస్తున్నాం.




# ‘ప్రజావాణి’ దరఖాస్తులను పరిష్కరించాలి

**భువనగిరి-నవభూమి:** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు చొరవచూపి బాధితుల కు న్యాయం చేయాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ‘ప్రజావాణి’లో బాధితుల నుంచి 30 దరఖాస్తులు తీసుకొని కలెక్టర్ మాట్లాడారు. వాటిలో రెవెన్యూశాఖకు చెందిన 17,పంచాయతీరాజ్ శాఖ రెండు, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ రెండు, జిల్లా కోఆపరేటివ్, వాటర్‌వ ర్క్స ఈఈ, వ్యవసాయ, వైద్య ఆరోగ్యశాఖ, హౌ సింగ్ డీఈఈ, చేనేతశాఖ, పోలీసశాఖకు చెందినవి ఒక్కొక్కటి ఉన్నాయి. కార్యక్రమంలో అదన పు కలెక్టర్ జి.వీరారెడ్డి,జడ్పీ సీఈవో, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, కలెక్టరేట్ ఏవో జగన్‌మోహన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.భూదాన్‌పోచంపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 530లో 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన రెండు ఎకరాల భూమిని కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని మూటపురం లక్ష్మమ్మ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. ఫగూడూరు టోల్‌ప్లాజాలో మహిళా సెక్యూరిటీ గార్డుగా మూడున్నరేళ్లుగా పనిచేస్తున్నానని, ఇటీవల షిఫ్ట్ ఇన్‌చార్జి తమను మానసికంగా వేధిస్తున్నాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని టోల్ ప్లాజా సెక్యూరిటీ గార్డులు సబిత, బసవయ్య మరో ఇద్దరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నెలసరి సమయంలో కూడా కనీసం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నాడని మహిళలు కలెక్టర్ ఎదుట బోరున విలపించారు.సొసైటీకీ తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, జాప్యం చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మల్కాపూర్ కోఆపరేటివ్ సొసైటీ రైతులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అం దజేశారు. సొసైటీ పదవీకాలం గత ఏడాది అక్టోబరులో ముగిసినా నేటికీ ఎన్నికలు నిర్వహించకుండా జిల్లా సహకార అధికారులు తాత్సారం చేస్తున్నారని యాదగిరిరెడ్డి, నర్సింహ, ఎర్రయ్య, బుచ్చిరెడ్డి, జంగయ్య, శ్రీశైలం, వాసయ్య, చాంద్‌పాషా, సిరాజ్ ఆరోపించారు.రాష్ట్ర ఉద్యమంలో పనిచేసి జైలు జీవితం గడిపానని, సొంత ఇల్లులేక అద్దెఇంట్లో ఉంటున్న తనకు 250గజాల స్థలాన్ని కేటాయించాలని పోచంపల్లికి చెందిన సంగిశెట్టి జనార్ధన్ కలెక్టర్‌ను కోరారు.






## లింగ నిష్పత్తి తేడా అధికంగా ఉంటే

# సహించేది లేదు

◆ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం కార్యదర్శి సూర్య కుమారి



**బాపట్ల నవభూమి:** ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి తేడా అధికంగా ఉంటే సహించేది లేదని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, వృద్ధుల సంక్షేమ శాఖల ప్రభుత్వం కార్యదర్శి, రోల్ అబ్జర్వర్ ఏ సూర్యకుమారి తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై ఈ ఆర్ ఓ లు, ఏఈఆర్వోలతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆమె సమావేశం నిర్వహించారు. పర్చూరు, చీరాలలో నియోజకవర్గాలలో లింగ నిష్పత్తి సరిగా లేకపోవడం ఏమిటని అధికారులను సూర్య కుమారి నిలదీశారు. చీరాల, వేమూరు నియోజకవర్గాలలోని బి ఎల్ వోలు సరిగా పనిచేయడం లేదని గుర్తించామన్నారు. అధికారులు నిర్లిప్తంగా ఉంటే కుదరదన్నారు. గైర్హాజరైన పర్చూరు ఈ ఆర్ ఓ కు మేము జారీ చేయాలని ఆదేశించారు. మృతల ఓటర్లు తొలగింపు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. కొత్త ఓటర్లను చేర్పించడం కొరకు అన్ని ప్రాంతాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాకు 2.73 లక్షల దరఖాస్తులు వచ్చాయని, తక్షణమే వాటిని విచారించాలన్నారు. గడువులోగా పరిష్కరించాలన్నారు. ఆధార్ అనుసంధానం ప్రక్రియ కేవలం 84 శాతం ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరగాలంటే ప్రతి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. గడిచిన 8 నెలల్లో 3,163 మంది ఓటర్లు వలసలు వెళ్లడంపై ఆరా తీశారు. జనవరిలో సవరణ ఓటర్ల జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లాలో 4,42,377 గృహాలు ఉండగా, 17 లక్షల 90 వేల 116 మంది జనాభా ఉన్నట్లు చెప్పారు. నూతనంగా 14,556 మంది దివ్యాంగులకు ఓటు హక్కు కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలతోనూ అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 27వ తేదీ నాటికి జిల్లాలో 12,91,065 ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. యువతకు ఓటు హక్కు కల్పించడానికి క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మృతుల ఓటర్లపై విచారణ జరిపి తొలగిస్తామన్నారు. సీఎంఓకి వెళ్లిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 26 అర్జీలు పీజీ ఆర్ఎస్ లో నమోదు కాగా ఒక్కొక్కటిగా సమీక్షించారు. రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సీఎం, మంత్రులకు వెళ్లిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తాసిల్దార్లతో ఆర్డీవోలు సమీక్షలు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలోకి తహసిల్దార్లు వెళ్లి విచారించాలని స్పష్టం చేశారు. ల్యాండ్ బ్యాంక్ ను మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. భవిష్యత్తులో పరిశ్రమలు అభివృద్ధి కోసం భూమి అవసరమన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం నిర్మాణానికి శ్రీకారం





## సీఎం నారా చంద్రబాబు నాయుడు పర్యటన

# విజయవంతం చేయాలి



### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల నవభూమి–:**రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయడానికి అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో స్థానిక బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను గొప్పగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని 1,431 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమావేశాలు జరపాలన్నారు. అతిథులంతా ఒకేచోట లేకుండా ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఐదు నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, 23 తరగతి గదులలో 912 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో చదువుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలలో వసతి పొందుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారి తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలన్నారు. పట్టణంలో ఉండే విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా ఆహ్వానం పంపాలన్నారు. ఆహ్వానించే ప్రక్రియలో సచివాలయాల సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేశామని, కమిటీకి కోఆర్డినేటర్ గా రేపల్లె ఆర్డిఓ వ్యవహరిస్తారన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ పై సమీక్షించేందుకు విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు, లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ జిల్లా ఎస్పీ వ్యవహరించాలన్నారు. హెలిప్యాడ్ నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత చీరాల ఆర్డిఓదేనన్నారు. సమావేశ ప్రాంగణం డిపిఓ పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అల్పాహారం, భోజనం ఏర్పాటు ప్రక్రియ డిఎస్ఓ కు అప్పగించారు. మున్సిపల్ పాఠశాల లోపల, వెలుపల పారిశుధ్యం బాధ్యత చీరాల మున్సిపల్ కమిషనర్ దేనన్నారు. విద్యార్థుల తల్లులతో నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళా, శిశు సంక్షేమ శాఖ పిడి పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి నిర్వహించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్స్ కమిటీ కోఆర్డినేటర్ గా ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ పర్యవేక్షించాలన్నారు. పర్యావరణ సంరక్షణ కమిటీకి అగ్నిమాపక శాఖ అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశ వేదిక డ్వామా పిడి, అలంకరించే బాధ్యత ఉద్యానవన శాఖ అధికారిది అని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ పట్టిన కారణంగా ఎవ్వరూ వరి కోతలు కోయవద్దు

## దెందులూరు మండలంలో పర్యటించిన వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు





**దెందులూరు నవంబర్ 27 నవభూమి** వాతావరణంలో మార్పులు తుఫాన్ కారణంగా వరి రైతులు ఎవరూ కూడా తొందరపడి వరి కోతలను కొయ్యవద్దని దెందులూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి దామ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం దెందులూరు మండలంలోని గోపన్నపాలెం. పోతునూరు .కొవ్వలి. దోసపాడు. ఉంద్రాజువరం దెందులూరు గ్రామాల్లో ఆయన పర్యటించి రైతులతో మాట్లాడారు .ఎట్టి పరిస్థితుల్లో తుఫాను ఉన్న నేపథ్యంలో రైతులు తమ పంటను కాపాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కోతలు కోయ వద్దు అని రైతులకు వ్యవసాయ శాఖ అధికారి సూచన చేశారు.దెందులూరు మండలంలో ఏ ఒక్క రైతు వరి కోతలు కోయవద్దని దెందులూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి దామా వెంకటేశ్వరరావు పలువురు సచివాలయ వ్యవసాయ ఫీల్డ్ అసిస్టెంట్లకు. రైతులకు సూచించారు వాతావరణ శాఖ ఈనెల 28 .29. 30 తేదీల్లో భారీ వర్షం సూచన తోపాటు హైలెట్ ప్రకటించారని అన్నారు. ఏ ఒక్కరైతు బుధవారం నుంచి వరి కోతలు కొయి రాదని అన్నారు

# విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివితేనే ఉన్నత శిఖరాలకు వెళతారు

**దెందులూరు నవంబర్ 27 నవభూమి** విద్యార్థులు క్రమశిక్షణతో ఒక లక్ష్యంతోనే చదివితేనే ఉన్నత స్థానాలకు వెళ్తారని మానవతా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పూర్వ రాష్ట్రపతి అవార్డు గ్రహీత మారు బోయిన కోటేశ్వరరావు అన్నారు. బుధవారం రేమల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసం కెరీర్ గైడెన్స్ పై పలు సూచనలను చేసి విద్యార్థులలో ఆలోచనలను రేకెత్తించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు లక్ష్యం లేకుండా చదివితే ఉన్నత శిఖరాలకు చేరలేరని తెలిపారు. గత సంవత్సరం 6. 7. 8 .9 తరగతులలో ప్రథమ ద్వితీయ స్థానమును సాధించిన విద్యార్థులకు 1000,500 నగదు జ్ఞాపిక ప్రశంసా పత్రము మొత్తము 9000 విలువ గలవి అందించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎ పాల్ అధ్యక్షతన జరిగినది అధ్యక్షులు జయరామచంద్రరావు డైరెక్టర్ రాజేశ్వరరావు ఈసీ మెంబర్ సూర్యనారాయణ ఉపాధ్యాయుడు భాస్కర్ పాల్గొన్నారు అధ్యక్షులు మానవతా హనుమాన్ జంక్షన్ తదితరులు ఉన్నారు




## కోటి 80లక్షలతో ఆర్టీసీ ఆర్ఎం

# కార్యాలయం నిర్మాణానికి శ్రీకారం

- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, రీజనల్ చైర్మన్ పూల నాగరాజు వెల్లడి
- ఆర్టీసీ బస్టాండ్ లో పెచ్చులూడుతున్న భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే,చైర్మన్
- బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండటంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా





**అనంత పురం నవంబర్27 నవభూమి** అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో కోటి 80 లక్షలతో ఆర్ఎం కార్యాలయాన్ని నిర్మించునున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు వెల్లడించారు. బస్టాండ్ ఆవరణంలో భవనాలు స్థిథిలావస్థకు చేరుకొని పెచ్చులూడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ లతో కలిసి భవనాలను పరిశీలించారు. ఆర్టీసీ ఆర్ఎంతో పాటు డిపో మేనేజర్, ఇతర అధికారులు వారి వెంట వచ్చారు. శిథిలావస్థకు చేరుకున్న ఆర్ఎం కార్యాలయాన్ని వారు పరిశీలించారు. అలాగే ప్రయాణికులు ఉండే భవనాలు కూడా పెచ్చులు ఊడటంపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఉండే చోట ఇలాంటి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అనంతరం అధికారులతో సమావేశమై పలు అంశాల గురించి చర్చించారు. ఆర్టీసీ ఆర్ఎం నూతన కార్యాలయం నిర్మాణాలకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశారని.. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఛైర్మన్ నాగరాజు వెల్లడించారు. ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితులు వచ్చాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆర్టీసీలో సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## బాల్యవివాహాల ముక్తి భారత్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ

# భాగస్వాములు కావాలి

**నెల్లూరు,నవంబర్ 27,(నవభూమి)::** సమాజంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన "బాల్యవివాహాల ముక్తి భారత్"కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఐసిడిసిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో కేంద్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల ముక్తిభారత్ ప్రచార ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా ఆయా జిల్లాల నుంచి అధికారులు,విద్యార్థినులు పాల్గొన్నారు.తొలుత కేంద్ర మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి అన్‌పూర్ణదేవి,సహాయమంత్రి సావిత్రిఠాకూర్ బాల్యవివాహాలను అరికట్టేందుకు, బాలికా విద్య ప్రోత్సాహానికి కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. బాల్యవివాహాల అనర్థాలపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌లు ప్రతిఒక్కరిని ఆలోచింపచేసే విధంగా ఉన్నాయి.నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లాస్థాయి అధికారులు, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.గ్రామస్థాయిలో బాల్యవివాహాలను అడ్డుకోవడం,ప్రజలకు అవగాహన కల్పించడం, బాల్యవివాహాల వలన కలిగే దుష్పరిణామాలు, బాల్యవివాహాల నిరోధక చట్టం అతిక్రమిస్తే అమలుచేయనున్న శిక్షలు మొదల్కైన అంశాలపై ముమ్మరంగా ప్రచారం చేయనున్నట్లు,ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో ఉదయ భాస్కర్ రావు,బాలల సంరక్షణ అధికారి సురేష్,సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నాగరాజకుమారి, జిల్లా

### ఐసిడిసిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్

ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, సిజెడబ్ల్యు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీనివాసులు, మహిళా పోలీసుస్టేషన్ సిఐ కృష్ణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, విద్యార్థినులు,ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.





## సత్యేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అశ్విన్ క్రిష్ణ మణి కంఠ జన్మదిన వేడుకలు



**దెందులూరు నవంబర్ 27 నవభూమి** విద్యార్థులు చిన్ననాటి నుండి చదువుతోపాటు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని భీమడోలు సత్యనారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ అన్నారు. బుధవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి శివారు తిమ్మన్నగూడెం గ్రామానికి చెందిన నర్రావుల సత్యనారాయణ. గంగ భవాని ల కుమారుడు ఎస్విన్ కృష్ణ మణికంఠ జన్మదిన సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి పండ్లు రొట్టెలు కేకులు పంపిణీ చేశారు. అనంతర విద్యార్థులకు పుస్తకాలు పెనులను తిమ్మనగూడెం గ్రామంలో పంపిణీ చేశారు

## మాల కార్పొరేషన్ డైరెక్టర్ అశోకుని కలిసిన టిడిపి సీనియర్ ఎస్సీ నాయకులు



**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజవర్గం నుంచి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్గా ఎన్నికైన చెల్లి అశోక్ నీ బుధవారం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు డైరెక్టర్ అశోక్ ని కలిసి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మధుర నరసింహమూర్తి, కుంచె మోహన్, మధుర శ్రీనివాసరావు, కుంచె రాజేష్, మధుర కృపానందం బుల మోహన్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన పరిటాల శ్రీరామ్

**అనంతపురం నవంబర్ 27 నవభూమి** పరిటాలకుటుంబం ,తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, తుమ్మల సత్య అనారోగ్యంతో విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆసుపత్రికి వెళ్లి తుమ్మల సత్యను ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అతని పరామర్శించి, సత్య ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో చర్చించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని డాక్టర్లను పరిటాల శ్రీరామ్ కోరారు.



### జాతీయస్థాయిలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియానికి మంచి పేరు తీసుకువచ్చేలా

# నూతన కమిటీ పని చేస్తుంది

- రాబోవు రోజుల్లో ఎన్టీఆర్ స్టేడియంలో ప్రణాళిక బద్ధంగా..క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు జరుగుతాయి
- సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతను అభినందించిన వైస్ చైర్మన్ యలవర్తి
- స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు



**గుడివాడ పట్టణం 27::-** ఈనెల 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని సేలంలో జరిగిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం లిఫ్టర్ పెద్ది జాన్ బాబు బంగారు పతకం సాధించారు. 74 కిలోల శరీర బరువు విభాగంలో పాల్గొన్న జాన్ బాబు.. పోటీల్లో అన్ని విభాగాల్లో కలిపి 617 కిలోల బరువునేత్తి బంగారు పతకం సాధించాడు.పతక గ్రహీతను గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కార్యాలయంలో కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ బుధవారం ఉదయం అభినందించారు.ఈ సందర్భంగా కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. జాన్ బాబు బంగారు పతకం సాధించడమే కాక.. పోటీల్లో దక్షిణ భారతదేశ స్ట్రాంగ్ మెన్ అవార్డు కూడా పొందడం గర్వకారణం అన్నారు.క్రీడాకారులను రూపొందించే కర్మాగారంగా ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకాలను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రధానంగా ప్రతిభగల క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు గెలుచుకునేలా శిక్షణ ఇస్తున్నామని ఈ సందర్భంగా యలవర్తి పేర్కొన్నారు.ఇప్పటికే వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఎన్టీఆర్ స్టేడియం లిఫ్టర్లు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారన్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతూ.. ఎన్టీఆర్ స్టేడియం కు జాతీయస్థాయిలో మంచి పేరు తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నామని యలవర్తి శ్రీనివాసరావు అన్నారు.ముఖ్యంగా క్రీడలపై ఎంతో ఆసక్తి ఉన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో.. ఆయన ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలు మెచ్చుకునే విధంగా పనిచేస్తూ.. క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహించేలా.. చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కోచ్ మారేళ్ళ వెంకటేశ్వరరావు, స్టేడియం ఉద్యోగులు పాల్గొన్నారు.

# తూనికలలో తేడాతో ప్రజలు అవస్థలు

- తూనికలు కొలతలు పర్యవేక్షణ లోపం ప్రజలకు శాపంగా మారింది
- తూనికలో తేడాలతో ప్రజల జేబులకు చిల్లులు



**మడకశిర,నవంబర్ 27 నవభూమి** నవభూమి:తూనికలలో తేడాతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.రొళ్ల మండలంలో పలు జోకా దుకాణాల్లో తూనికలో కొలతలు అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ప్రజలకు శాపంగా మారింది.ఏ దుకాణాలకు వెళ్లిన తూనికలో తేడాలు కనిపించడం వల్ల ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. దుకాణాల్లో అమ్మకాలు చేస్తున్న కొన్ని రకాల సరుకులు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని పలువురు పేర్కొంటున్నారు.క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు మోసాలకు నిలయంగా దుకాణాలు మారాయాన్ని విమర్శిస్తున్నారు. ప్రజలకు నాణ్యతతో పాటు మోసాలు లేకుండా నాణ్యత సరుకులు అందించవలసిన దుక్కన దారులు ఇలా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇటు అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరించడం వల్ల ప్రజలు వ్యాపారులు మోసాలు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.రొళ్ల మండలంలోని కిరాణా షాపులు.. చికెన్ దుకాణాలు,మటన్ దుకాణాలు, ఉల్లిపాయలు బంగాళ దుంపలు దుకాణాలు తదితర దుకాణాల్లో వినియోగదారులను మోసం చేసి దోచుకుంటున్నారని పేర్కొంటున్నారు. ప్రజలకు ఏ సరుకులు నాణ్యమైనవి. గ్రేడులు వారీగా.. వాటి ధరలు పట్టిక ప్రతి దుకాణంలో పెట్టవలసి ఉండగా ఏ దుకాణంలో కూడా బోర్డులు కనిపించని పరిస్థితి కనిపిస్తుంది. దీని పై అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కావడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతి సరుకులకు దుకాణదారులు ఎం ఆర్ పి ధర కు బిల్లు ఇవ్వవలసి ఉంటుంది .ఎక్కడా బిల్లులు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడే అవకాశం ఉందని పలువురు ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తూనికలు సక్రమంగాను. నాణ్యమైన సరుకులు అందించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొంటున్నారు.

## మడకశిరలో పలు హొటల్ తనిఖీ

**మడకశిర నవంబర్ 27 నవభూమి:** మడకశిర పట్టణంలోని పలు హెూటల్స్,టీ స్టాల్స్ లను బుధవారం ఫుడ్ తనిఖీ అధికారులు తనిఖీ నిర్వహించారు.మడకశిర పట్టణంలోని పావగడ రోడ్డు నందు గల పద్మశ్రీ హెూటల్లో కిచెన్ రూమ్ అపరిశుభ్రతగా ఉందని,సేఫ్టీ ఏ మాత్రం లేదని హెూటల్ యజమానులతో మాట్లాడి హెచ్చరించారు. ప్రిన్స్ చాయ్ దుకాణానికి లైసెన్స్ లేదని నోటీసులు అందించారు.14 రోజులలోపు పద్మశ్రీ హెూటల్లోని కిచెన్ రూమ్ ను మార్పు చేయాలని, వంటలకు వాడే వంటనూనెలను ఒకసారి మాత్రమే వాడాలని వాటిని మరలా వాడకూడదని, ఫుడ్ కలర్స్ వాడకూడదని, వంటవాళ్లు తగిన జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని పద్మశ్రీ హెూటల్ యజమానికి అధికారులు పలు సూచనలు ఇచ్చారు.14 రోజుల తర్వాత ఎలాంటి మార్పులు చేయకపోతే జరిమానా లేదా 6 నెలలు జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉంటాయని అధికారిణి తస్లీమా భాను హెచ్చరించారు.



# పూల నాగరాజు పార్టీకి సైనికుడులా పనిచేశారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

## ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉంది

## ఆర్టీసీని అభివృద్ధి వైపు నడిపిస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్ష



**అనంత పురం. నవంబర్ 27 నవభూమి** ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు పార్టీకి ఒక సైనికుడులా పనిచేశాడని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఆయన ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో కలిసి పూల నాగరాజుకు ఘనంగా సన్మానం చేశారు. రాయలసీమలోనే కీలక పదవి వచ్చినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పూల నాగరాజు ఒక సామాన్య కార్యకర్త దగ్గర నుంచి పార్టీకి ఎన్నో సేవలు అందించారన్నారు. జెడ్పిటిసిగా, జడ్పీ చైర్మన్ గా ఆయన ప్రజలకు కూడా ఎంత సేవ చేసారన్నారు. అలాంటి వ్యక్తికి రాయలసీమలోనే కీలకంగా ఉన్న ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు పార్టీ ఆయనకు భవిష్యత్తులో కూడా మరింత గుర్తింపునిస్తుందని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. మరోవైపు ఆర్టీసీలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే విధంగా ఆయన పనిచేస్తారని ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎమ్మెస్ రాజులు పేర్కొన్నారు.

# టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడును కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంత పురం నవంబర్ 27 నవభూమి** తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్ గా నియమింపబడిన బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బి.ఆర్.నాయుడు) ని, హైదరాబాద్ లోని ఆయన కార్యాలయం లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బి ఆర్ నాయుడును టిటిడి చైర్మన్ గా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడుతోనే తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి చెందుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో టీటీడీలో భక్తాదులకు వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. భక్తాదుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే దిశగా కూటమి ప్రభుత్వం వెళు తుందన్నారు.



## మాకు ప్రాణహాని ఉంది..

# సారూ రక్షణ కల్పించండి

- మాపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయండి
- బాధితురాలు టి భువనేశ్వరి



**నెల్లూరు,నవంబర్ 27,(నవభూమి)::** నెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట మండల పరిధిలోని కొత్తూరు పంచాయతీలో ఏడో మైల్ ప్రాంతంలో నివాసం ఉన్న తమ్మిరెడ్డి భువనేశ్వరి, సుబ్రహ్మణ్యం దంపతులకు ఆరో తరగతి చదివే పాప ఉందని,అయితే అదే ప్రాంతంలో ఉన్న వినయ్ దుకాణానికి తినుబండారాలు కొనుక్కోవడానికి తమ పాప వెళితే.. మైనర్ పాపను 5000 రూపాయలు డబ్బులు ఇస్తానని మాయమాటలు చెప్పి పాపను లైంగిక దాడి చేయడానికి దుకాణం యజమాని వినయ్ ప్రయత్నించాడని,ఈ విషయాన్ని మైనర్ పాప తల్లిదండ్రులు దృష్టికి తీసుకుని వెళ్లడంతో వినయ్ ను తల్లిదండ్రులు నిలదీయడం జరిగిందని, వినాయ్ తో పాటు పదిమంది కలసి తమపై దాడి చేశారని.. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో వినాయ్ తో పాటు దాడి చేసిన పదిమందిపై కేసు నమోదు అయినప్పటికీ.. రాజకీయ ఒత్తిడి వల్ల పోలీసులు 11మందిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని,11మంది వల్ల తమకు ప్రాణహాని ఉందని,ఉన్నత అధికారులు స్పందించి తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని నెల్లూరు ప్రెస్ క్లబ్లో విలేకరుల ముందు బాధితురాలు భువనేశ్వరి వేడుకున్నారు.నెల్లూరు నగరంలోని ఏపీయూడబ్ల్యూజేఏ ప్రెస్ క్లబ్లో బాధితురాలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తినుబండారాలు కొనుక్కోవడానికి తమ పాప నవంబర్ 2వ తేదీన వినయ్ దుకాణానికి వెళ్లిందని.. ఆ సమయంలో చేయి పట్టుకొని అభ్యాస పదజాలంతో మైనర్ బాలికను లైంగిక దాడి చేయడానికి ప్రయత్నించాడని,మైనర్ బాలిక గట్టిగా కేకలు వేస్తూ.. ఇంటికి వచ్చిందన్నారు. జరిగిన విషయాన్ని మైనర్ బాలిక తల్లిదండ్రుల దృష్టికి తీసుకొని వచ్చిందన్నారు.అప్పుడే మైనర్ బాలిక తల్లిదండ్రులు జరిగిన విషయాన్ని వినాయ్ ను అడగ్గా వినయ్ పదిమందిని తీసుకుని వచ్చి తమపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్ 16వ తేదీన మైనర్ బాలికను లైంగిక దాడి చేయడానికి ప్రయత్నించిన వినయ్ తో పాటు పదిమందిపై ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినప్పటికీ.. 11మందిని ఇప్పటివరకు అరెస్ట్ చేయలేదన్నారు.ఆ 11 మంది వల్ల తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని.. ఇంకనైనా ఉన్నత అధికారులు స్పందించి 11మందిని అరెస్ట్ చేసి.. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# చిన్న మధ్య తరహా పరిశ్రమలపై సర్వే నిర్వహించాలి

## జిల్లాకలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల నవభూమి–:** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై సమగ్ర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎంఎస్ఎంఇ(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల) నిర్వహణ సర్వేపై బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా, మండల స్థాయి అధికారులకు వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు.పరిశ్రమలను గుర్తించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యాధునికమైన సర్వే సపోర్ట్ యాప్ లో ఎం ఎస్ ఎం ఈ లను నిక్షిప్తం చేయాలన్నారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ లను సైతం క్యాటగిరి–1, క్యాటగిరి–2, క్యాటగిరి–3 కింద నిర్ధారించాలన్నారు. చిన్న పరిశ్రమలు, వివిధ ఉత్పత్తులు ఉండే వ్యాపారాలను సైతం ఇందులో చేర్చాలన్నారు. సర్వే కి సంబంధించిన వివరాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం ఏ జయలక్ష్మి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎం మధు, జోనల్ మేనేజర్ కె మంగాదేవి, పరిశ్రమల శాఖ ఏడి ఏ సుమధుర వాణి, ఐపీఓ వి సురేంద్ర, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండలాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్లానింగ్ సెక్రటరీ సస్పెన్షన్

**విశాఖపట్నం, నవభూమి** అక్రమ నిర్మాణానికి పరోక్షంగా సహకరించారనే అభియోగంపై జోన్–8 పరిధి సుజాతనగర్ వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ సుబ్బలక్ష్మిని సస్పెండ్ చేస్తూ జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. సుజాతనగర్లో సుమారు 268 చదరపు గజాల స్థలంలో సెల్లార్ం్రగౌండ్ం2 ఫ్లోర్ వ్యక్తిగత నివాసగృహం నిర్మాణానికి జీవీఎంసీ నుంచి ప్లాన్ తీసుకున్నారు. భవన యజమాని జీవీఎంసీ జారీచేసిన ప్లాన్ను ఉల్లంఘించి అదనంగా మరో మూడు అంతస్థులు నిర్మించేశారు. అధికారులు ఇటీవల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సుజాతనగర్ వెళ్లినప్పుడు అక్రమ భవనం కనిపించింది. అంతతక్కువ స్థలంలో అంతపెద్ద భవన నిర్మాణానికి ప్లాన్ ఎలా జారీచేశారనే ప్లాన్ను పరిశీలించగా జీం2కి అనుమతి ఇస్తే అదనంగా మూడు అంతస్థులు నిర్మించినట్టు తేలింది. దీనిపై వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ సుబ్బలక్ష్మిని అధికారులు వివరణ కోరగా ఆమె నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**మాడుగుల నవంబర్ 27 నవభూమి** నియోజక వర్గం లో 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కి , మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం 50 వేల నుంచి 60 వేల రూపాయల ఖర్చుతో నిర్వహించాలని అన్నారు. ప్రజా ధనాన్ని వృథా కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో 104 ఉద్యోగులు అధికంగా పాల్గొన్నారు.

# రైతులకు వేరు శనగ విత్తనాలు పంపిణీ

**మాడుగుల నవంబర్ 27 నవభూమి** దేవరాపల్లి లో స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి రైతులకు వేరు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు కావలసినవి ప్రభుత్వం ద్వారా లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు , మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు , మండల టీడీపీ అధ్యక్షులు చితిమిరెడ్డి , సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ , ఎంపీటీసీ మోల్లి కృష్ణ మూర్తి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రెవెన్యూ అధికారులు



**నెల్లూరు,నవంబర్ 27,(నవభూమి)::**నెల్లూరు మేయర్ స్రవంతిజయవర్ధన్ ను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రెవిన్యూ అధికారులు హెచ్ ఇనాయతుల్లా,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు బాధ్యతలు చేపట్టిన ఆర్.వంశీ నాథ్ రెడ్డి,టీ కార్తీక్ రెడ్డి,బి సందీప్,టి శరత్ బాబు,ఎస్ శ్రావణ్ కుమార్ లు మేయర్ ఛాంబర్ నందు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులకు మేయర్ అభినందనలు తెలియజేశారు.

## విద్యుత్ కార్మిక జిల్లా కార్యదర్శి సభ్యుడు వెంకటేష్ విద్యుత్ అధికారులు అభినందనలు




**అమలాపురం (నవభూమి).** డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం అమలాపురం వాసర్ల గార్డెన్ నందు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వారి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమం ఏపీ ఈపీడీసీఎల్ కార్యదర్శి బొబ్బరవీంద్ర హాజరైనారు ఈ యొక్క కార్యక్రమానికి అమలాపురం డివిజన్ 327 సభ్యులు సుమారుగా 50 మంది తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘంలో జాయిన్ అయినారు ఈ సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా భారతి వెంకటేశ్వరరావు మరియు ఎం గణేష్ కుమార్ వారిని ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా దేవదాస్ రమేష్ కుడుపూడి బాలాజీ మరియు బడుగు రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి నన్ను ఆశీర్వదించిన అందరికీ ఎందుకని వెంకటేష్ కృతజ్ఞతలు

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు

**కౌతాళం, నవంబర్ 27(నవభూమి న్యూస్ ):** మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాదచారి ఆధ్వర్యంలో కౌతాళంలోని వైయస్ఆర్ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగిందని సర్పంచ్ పాల్ దినకర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాల్ దినకర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ద్వారా వచ్చిన రూ.15లక్షల నిధులతో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ కాలువలు వేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బుజ్జీ స్వామి, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య,మాజీ చైర్మన్ వడ్డే రామన్న, మాజీ సర్పంచ్ అవతారం, నాయకులు సత్యప్ప స్వామి, ఉమాపతి, సమ్మద్,వార్డ్ మెంబర్ రామకృష్ణ, వెంకట రామ రాజు, షేక్షవలి, తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి

### ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య





**నెల్లూరు,నవంబర్ 27,(నవభూమి)::**నెల్లూరు నగర వ్యాప్తంగా నిర్వహణలో లేని ఖాళీ స్థలాలను గుర్తించి.. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక హరనాథపురంలోని 4వీధులలో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పర్యటించారు. నిర్వహణలో లేని స్థలాలలో వర్షపునీరు చేరిపోయి దోమలు విపరీతంగా పెరిగేందుకు ఆస్కారం ఉందని,ఖాళీ స్థలాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని,దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని,పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు.డ్రైను కాలవల పూడిగతీతకు అడ్డుగా ఉన్న వాటిని తొలగించి, పారుదల సజావుగా జరిగేలా పనులు చేపట్టాలని ఆదేశించారు.కొన్ని డ్రైను కాలువలకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అశోక్, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు. పి.అర్.ఓ.

## నెల్లూరు నగరపాలక సంస్థ

### డబ్ల్యూయుఎ ప్రెసిడెంట్‌లుగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే బీవీ కు ధన్యవాదాలు

### ఎన్ గోవర్ధన్ రెడ్డి

**ఎమ్మిగనూరు, నవంబరు 27 (నవభూమి):** నియోజకవర్గంలో నందవరం మండల పరిధిలోని చిన్నకొత్తిలి డిస్ట్రిబ్యూటర్(డబ్ల్యూయుఎ) ఛానల్ 1 కు ప్రెసిడెంట్ గా హలహర్వి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి కుమారుడు ఎన్ గోవర్ధన్ రెడ్డి,మరియు అదే గ్రామానికి చెందిన బోయ ఎర్రం నాయుడు ను గంగవరం డిస్ట్రిబ్యూటర్ (డబ్ల్యూ యుఎ) ఛానల్ 1కు ఎన్నుకున్నందుకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నకొత్తిలి,గంగవరం డిస్ట్రిబ్యూటర్(డబ్ల్యూయుఎ) ఛానల్ లకు మా గ్రామానికి రెండు ప్రెసిడెంట్ పదవులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే బీవీ కు ధన్యవాదాలు తెలిపారు.అలాగే వారు నమ్మకాన్ని వమ్ము చేయకుండా డిస్ట్రిబ్యూటర్ ఛానల్ నుండి రైతులకు సాగునీరు అందించడానికి మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు.





## గాయపడిన వారిని పరామర్శించిన దళిత సమాఖ్య నాయకులు



**కౌతాళం, నవంబర్ 27, (నవభూమి న్యూస్)** మండలంలోని కుంబళనూరు గ్రామానికి చెందిన మాల ఈరన్న, ఈరన్న కుమారుడు కృష్ణ, కృష్ణ భార్య లక్ష్మి ఈనెల 24వ తేదీన తోవి గ్రామంలో జరిగిన దాడిలో గాయపడ్డారు. వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య నాయకులు విజయ్కుమార్,కాత్రికి ప్రకాష్, మరళి ముఖేష్, చూడి అబ్రహం, బదినేహాల్ ఈరన్న నదిచాగి ఉసేనిలు బుధవారం ఆస్పత్రికి వెళ్ళి పరామర్శించారు. దాడి చేసిన వారిని వెంటనే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, దాడులను ఉపేక్షించరాదని పోలీసుశాఖకు విజ్ఞప్తి చేశారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు చేయి కలపండి



**మడకశిర,నవంబర్ 27, నవభూమి:**బాల్య వివాహాలను అందరు కలిసికట్టు గా అరికట్టాలని అంగన్వాడి సూపర్వైజర్ సన్నక్క అన్నారు. బుధవారం రొళ్ల మండల పరిషత్ కార్యాలయ%శీ%, తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో అంగన్వాడి కార్యకర్తలు సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ ఆదేశాలకు కట్టుబడి ఉండాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని అంగన్వాడి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.బాల్య వివాహాల నిరోధక చట్టం 2007లో అమలులోకి వచ్చిందని, ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం మహిళల వివాహ వయస్సును 18 నుండి 21 పెంచిందన్నారు. బాల్య వివాహాల వల్ల విద్య దూరం అవుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తగిన అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ , ఫీల్డ్ అస్టడెంట్లు పాల్గొన్నారు.

## పాముల సంచారంపై జాగ్రత్తగా ఉండాలి:వెంకటేష్

**మాడుగుల నవంబర్ 27 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్థానిక స్నేక్ క్యాచర్ పెచ్చేటి వెంకటేష్ పాముల సంచారం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పాములు సంచారం పై ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేసారు.పాము కాటు వేసినపుడు భయపడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లాలన్నారు.పాములు కనిపిస్తే వాటిని చంపకూడదని అన్నారు. పాములు కనిపించినప్పుడు భయపడకుండా దగ్గరలో ఉన్న తమకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

